జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

రంగారెడ్డి    సంపుటి : 15    సంచిక : 281    వెల: రూ.5    పేజీలు: 08    RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com

# సంక్షోభంలోకి వ్యవసాయ రంగం

**ఆముదాలవలస కేంద్రంగా ఎరువుల అక్రమ తరలింపులపై చర్యలు చేపట్టాలి**

**వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ డిమాండ్**

ఆముదాలవలస,జ్యోతి న్యూస్ :
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలో వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడిందని వైసీపీ యువ నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్ ఆరోపించారు. శనివారం తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత వైసీపీ పాలనలో ఖరీఫ్ సీజన్‌కు ముందుగానే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఆర్థిక సాయం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించేవారని, రైతు భరోసా పథకంలో భాగంగా సకాలంలో నగదు జమ చేసి సాగును పండగలా మార్చేవారని గుర్తు చేశారు.కానీ ప్రస్తుతం రైతులు ఎరువుల కోసం రైతు భరోసా కేంద్రాల వద్ద క్యూలు కడుతున్నారని, కూటమి పాలనలో పలువురు నాయకులు తమ ఇళ్లను గోదాములుగా మార్చి, ఎరువులను ఇష్టానుసారం పంపిణీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి రైతులను కష్టాల్లోకి నెడుతున్నారని, ఈ పరిస్థితికి వ్యవసాయ శాఖ మంత్రి, కలెక్టర్, సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అమదాలవలసలో ఎరువుల అక్రమ తరలింపు ఆరోపణలుదకొంతమంది వ్యవసాయ అధికారులు, రైల్వే సిబ్బంది, వ్యాపారులు కుమ్మక్కై అమదాలవలస రైల్వే గూడ్స్ షెడ్ గోదాముల నుంచి ఎరువులను అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైల్వే నిబంధనల ప్రకారం 5 8 గంటల్లో ఖాళీ చేయాల్సిన వ్యాగన్లు, ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసి రాత్రి సమయంలో ఖాళీ చేసి అక్రమ తరలింపులు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.గోదాముల నుంచి రాత్రిపూటే ఎక్కువ ఎరువులు అక్రమంగా తరలిపోతున్నాయని, కంపెనీ ప్రతినిధులు, వ్యాపారులు, కొంతమంది అధికారులు కలసి ఈ వ్యవహారం




నడుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులకు అందాల్సిన ఎరువులు పక్కదారి పట్టడం వల్ల పంటల సాగు దెబ్బతింటోందని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని చెక్ పెట్టాలని వైసీపీ యువ నేత డిమాండ్ చేశారు.

# జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవ సందర్భంగా వసతి గృహానికి బాలసాహిత్య పుస్తకాలు అందజేత

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 10** జాతీయ పుస్తక ప్రేమికుల దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి లోని బీ.సి. బాలికల వసతి గృహంలో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ వారు ఏర్పాటు చేసిన మిని గ్రంధాలయానికి విద్యార్థినిలకు ఉపయోగ పడే దాదాపుగా రెండు వందల బాల సాహిత్య పుస్తకాలను గూడూరు గ్రంథాలయ అధికారిణి కవిత బాయి వసతి గృహ అధికారిణి గిరిజా దేవి మరియూ హిందీ పండిట్ గఫూర్ చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా వసతి గృహ అధికారిణి గిరిజా దేవి మాట్లాడుతూ పుస్తకాలను మించిన గొప్ప స్నేహితులు లేరని చిన్నప్పటినుండే విద్యార్థినిలకు మంచి పుస్తకాలను చదవడం అలవాటు చేస్తే వాళ్ళు జీవితంలో ఎంతో ఎదుగుతారని వసతి గృహాలలో పిల్లలకు ఇంటి మీద బెంగను మంచి సాహిత్య పుస్తకాలు తీరుస్తాయని ఇక్కడ సెల్ఫోన్లకు అనుమతి లేదు కనుక పిల్లలు తమ పాఠ్యాంశాలతో పాటు ప్రపంచంలో ఉన్న వివిధ సాహిత్య పుస్తకాలు చదువుకొని జీవితంలో ఎంతో ఎదుగుతారనే సదుద్దేశంతో ఈ పుస్తకాలను వసతి గృహానికి బహుమతిగా ఇచ్చిన గ్రంధాలయ



అధికారిణి కవిత బాయి కి అభినందనలు తెలిపారు. హిందీ పండిట్ గఫూర్ మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వసతి గృహాలలో మినీ గ్రంథాలయాలు ఏర్పాటు చేశారని ఈ గ్రంథాలయాలకు మరిన్ని పుస్తకాలు చాలా అవసరం ఉందని ప్రతి ఒక్కరు కూడా విద్యార్థినులకు ఉపయోగపడే మంచి పుస్తకాలను వసతి గృహంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాధికారిని గిరిజాదేవి హిందీ పండిట్ గఫూర్ విద్యార్థినీలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**రాయచోటి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ అరవింద్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో మెయిన్ రాజు స్కూల్ నందు 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది, అందులో 25 మందికి శస్త్ర చికిత్స అందిస్తున్నారు, రాయచోటి మీదుగా ఈ మధ్యాహ్నం బయలుదేరి సోమవారం మధ్యాహ్నం కి శస్త్ర చికిత్సను గావించి తదుపరి వారికి అవసరమైనటువంటి అద్దాలను అందించి తర్వాత తిరిగి వారిని రాయచోటికి చేర్చడం జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పి.శ్యామ్ తెలియజేశారు. అనంతరం రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ మాట్లాడుతూ అందత్వ నివారణ అర్థం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఏర్పడిందని అలాగే ఎన్నో సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, గతంలో కూడా ఎన్నో శస్త్ర చికిత్సలు నిర్వహించారని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఉదయం అల్పాహారము మరియు మధ్యాహ్నం భోజనాన్ని అధ్యక్షుడు లయన్ పి శ్యామ్ గారి దాతృత్వం తో అందించారని ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి లయన్ కె మనోహర్ రాజు,లయన్ షంషిర్ వలి,లయన్ శ్రీనివాసులు,లయన్ శ్రీనివాసులు రెడ్డి అలాగే ఎస్వి కంటి ఆసుపత్రి డాక్టర్లు ప్రవళిక,శ్రీలలిత,



కౌన్సిలర్ జనని,వాలంటీర్ శ్రీకాంత్ రెడ్డి,క్యాంపు ఇంచార్జీ దిలీప్ పాల్గొనడం జరిగింది.

# ఈనెల 11న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

**రాయచోటిలో జరగనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉండనున్న రామసముద్రం, కురబలకోట, రాయచోటి, మండలాల తాసిల్దార్లు**

**అర్జీలను వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**

**అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 11న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్లో స్వీకరించే అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు రామసముద్రం, కురబలకోట, రాయచోటి, మండలాల తాసిల్దార్లు రాయచోటిలో జరగనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమానికి రాగలరని తెలిపారు.




## కొండలలో వెలసిన కిష్టాపురం ఆంజనేయ స్వామికి శ్రావణ శనివారం విశేష పూజలు

**పూజారి వడ్ల బాలు**



**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమై తుగ్గలి గ్రామం కొండలలో వెలిసిన కిష్టాపురం ఆంజనేయస్వామి కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రదాత అయిన శ్రీ కిష్టాపురం ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజారి వడ్ల బాలు స్వామి వారికి జలాభిషేకం, పాలాభిషేకం, కుంకుమార్చన, సహస్ర నామార్చన తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి ఆకు పూజ చేసి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. శ్రావణ మూడో శనివారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున వివిధ గ్రామాల నుండి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామివారికి అభిషేకం విశేష పూజలు నిజరూప దర్శనం అన్నదాన కార్యక్రమం జరుపబడినది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తమ మొక్కలు చెల్లించుకున్నారు

## జడ్పీటీసీ ఉపఎన్నికల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



**సిద్ధవటం ఆగస్టు 10 ప్రజా జ్యోతి న్యూస్** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా ఒంటిమిట్ట టౌన్‌లో కూటమి నేతలు విస్తృత స్థాయిలో ప్రచార నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్గదర్శకంలో, మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మూర్తి జగన్ మోహన్ రాజు నేతృత్వంలో ఉత్సాహంగా ప్రచార కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలనుకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు "మీరు వేసే ప్రతి ఓటు రాష్ట్ర భవిష్యత్తుకు తొలి మెట్టు. అని టీడీపీకి మద్దతు తెలుపుతూ కచ్చితంగా ఓటు వేసి అభ్యర్థిని గెలిపించండి"ని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, రాజశేఖర్ యాదవ్, సుబ్బరాయుడు, రఘు, శంకర్, ప్రసాద్, శ్రీను, శ్రీనివాసులు సుబ్బా రెడ్డి, కరెంట్ రమణ, ఒంటిమిట్ట సుబ్బరాయుడు, మణి, మామిళ్ళ ఈశ్వరయ్య తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మద్దిరేవుల రాజారెడ్డి చిత్ర పాఠం కు నివాళులు అర్పించిన


**మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి**



**అక్కిరెడ్డిపల్లి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి .. మద్దిరేవుల గ్రామంలో మాజీ సర్పంచ్, మాజీ డిసిసిబి డైరెక్టర్ మద్దిరేవుల రాజారెడ్డి దిశ దిన కర్మఖండ కార్యక్రమం కు హాజరై అయన చిత్రపటానికి నివాళులు అర్పించిన లక్కీరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అర్పిచారు.ద

## ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తీరని లోటు

**: శ్రీకాంత్ రెడ్డి**



**సంబేపల్లి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** సంబేపల్లె మండలం దేవపట్ల సర్పంచ్ ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి వేణుగోపాల్ రెడ్డి చేసిన కృషి అమోఘమైందని, ఆయన సేవలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఒక మంచి ప్రజా నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.వేణుగోపాల్ రెడ్డి గారితో తనకు ఉన్న సన్నిహిత సంబంధాలను గుర్తు చేసుకుంటూ, ఆయన ఆకస్మిక మృతికి శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా దిగ్భ్రాంతికి గురయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.అలాగే, వేణుగోపాల్ రెడ్డి కుమారులు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి వారి సోదరులతోనూ ఫోన్ ద్వారా మాట్లాడి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

**రాయచోటి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)**ంపేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు అధికంగా నివాసం ఉండే రాయచోటి పట్టణంలో రోటరీ క్లబ్ మరియు రాజ్ చిన్న పిల్లల హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించడం, ఈ శిబిరం నందు పిల్లలకు ఉచితంగా వైద్యం మరియు వైద్య పరీక్షలు మరియు మందులు ఉచితంగా అందజేయడం, ఈ శిబిరానికి హైదరాబాదు నుంచి డాక్టర్ వంగవీటి శరత్ చంద్ర గారు మరియు రాజ్ చిన్నపిల్లల హాస్పిటల్ డాక్టర్ చక్రాల రాజ్ కుమార్ గారు ఈ శిబిరం నందు పిల్లలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని తెలియజేసి డాక్టర్లను మరియు రోటరీ క్లబ్ వారిని శాలువ కప్పి సన్మానం చేసి అభినందించిన రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు, ఈసందర్భంగా రోటరీ క్లబ్ వారు మరియు డాక్టర్ రాజ్ కుమార్ గారు ప్రసాద్ బాబు గారికి శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్ గారు, సెక్రటరీ మహేష్ రాజు గారు,, ట్రెజరర్ సూర్య ప్రకాష్ గారు, డిస్టిక్ ఆఫీసర్ కృష్ణదేవరాయలు గారు, సురేష్ కుమార్ గారు, రియాజుద్దీన్,అష్రఫ్ అలీ, జోషి, మనోజ్ కుమార్, సభ్యులు, రూపేష్ ,సురేష్, మహ్మద్ హుస్సేన్, టీడీపీ నాయకులు సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, ప్రసాద్, బడిశెట్టి రవి, వాకా వాసు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా దీపం సినిమాకు పూజ ప్రారంభం

**వైఎస్ఆర్ కడప జిల్లా ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** పల్లె ప్రాంతంలో సినిమా షూటింగ్ ప్రారంభించడం శు భపరిణామం అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు అన్నారు కడప జిల్లా శ్రీ అవధూత కాశి నాయన మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన ముత్తుముల లోకేష్ హీరోగా "విద్యా దీపం" అనే సినిమా శనివారం రాత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ప్రముఖ సంఘసేవకులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు వ్యవహరించారు. శ్రీ అవదూత కాశినాయన మండల విద్యాశాఖాధికారి శ్రీమతి ఓ నిర్మల మరియు యస్ టి యూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పిల్లి రమణారెడ్డి సూరా భాస్కర్ రెడ్డి బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు హీరో , హీరోయిన్ లపై క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో హీరో లోకేష్ మరియు హీరోయిన్ సావిత్రి కృష్ణ తో పాటు 40 మంది నటీనటులు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రధాన పాత్రధారి హీరో లోకేష్ తన రెండో సినిమా "కాలేజ్ డేస్ "వచ్చే నెలలో రిలీజ్ కాబోతుందని విద్యా దీపం కథ తనకు బాగా నచ్చిందని చెప్పారు. సినిమా దర్శకుడు శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తన మొదటి చిత్రంగా విద్యా వ్యవస్థలోని కీలక అంశాలు ప్రధానంగా తీసుకోని కథ రాసుకొన్నాను ఈ కథ జాతీయ అవార్డు తెచ్చే సినిమా అవుతుందన్నారు ప్రభుత్వ విద్యా రంగం




నానాటికి పడుతున్న పరిస్థితుల్లో విద్యార్థుల్లో ర్యాగింగ్ , డ్రగ్స్, ఆత్మహత్యలు, అపరిపక్వ ప్రేమలు లాంటి అన్ని అంశాలను తన సినిమాలో చూపించ బోతున్నట్లు తెలిపారు. ఈ సినిమాకు మూడు పాటలు పోరుమామిళ్ళకు చెందిన తెలుగు లెక్చరర్ మహమ్మద్ రఫీ అద్భుతంగా రాశారు. పల్లె ప్రాంతంలో సినిమా షూటింగ్ ప్రారంభం కావడం అభినందించదగ్గ విషయమని, ముఖ్య అతిథులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు గ్రామ పెద్ద మాజీ సర్పంచ్ లింగారెడ్డి పి రోసిరెడ్డి ఉపసర్పంచ్ సోమయ్య అలాగే గ్రామ పెద్దలు చిత్ర బృందాన్ని అభినందించారు మా ఊర్లో జరుగుతుంది కాబట్టి ఈ సినిమాకు ఏమైనా అవసరమైతే మా గ్రామస్తులు అందరం వారికి అందుబాటులో ఉంటామని తెలిపారు. డైరెక్టర్ శ్రవణ్ కుమార్ ప్రొడ్యూసర్ శ్రీనివాస్ శ్రీపతి రెండో హీరోయిన్ ఆమని డి ఓ పి సతీష్ ఎడిటర్ రవికొరియోగ్రఫీచంద్ర సుధాకర్ సురేష్ నాయుడు సినిమాకు సంబంధించిన సినీ నటులు గ్రామస్తులు చుట్టుపక్క గ్రామ సినిమా అభిమానులు యువత పాల్గొన్నారు.

## ఇబ్రహీంపేట గ్రామ ప్రజలతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.



**ఒంటిమిట్ట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ఆదివారం రోజు సాయంత్రం ఇబ్రహీంపేట గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు టిడిపి అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డి తో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం కోసం నాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేయాలి.ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ ప్రజలు గుడి, సిమెంట్ రోడ్లు అడగగా తొందర్లోనే వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మరియు టిడిపి నాయకులు పై నమ్మకంతో పార్టీలో చేరుతున్న వైసీపీ సీనియర్ నాయకులు

**మలకాడపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సమక్షంలో వైసిపి సీనియర్ నాయకులు టిడిపి లోకి చేరిక**



**ఒంటిమిట్ట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట మండలం మలకాడపల్లి గ్రామంలో ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటశేషారెడ్డి, గంగిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి లు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు మరియు మంత్రివర్యులు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు

## జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, శ్రీ అన్నమయ్య డాన్స్ అకాడమీ,

**అపుస్మా సంయుక్త తత్వావధానంలో కృష్ణార్ణం వందే జగద్గురుం కార్యక్రమం**

**ఆగస్ట్ 11 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో ఇండోర్ స్టేడియం నందు ఈరోజు శ్రీ అన్నమయ్య డాన్స్ అకాడమీ అపుస్మా సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణం వందే జగద్గురుం అనే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం సంస్కృత సప్తాహంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుప్రసిద్ధ జ్యోతిష విద్వాంసులు శ్రీ సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి విచ్చేసి కృష్ణం వందే జగద్గురుం కార్యక్రమం థీమ్ ను వివరించడం జరిగినది. భగవద్గీత గొప్పతనాన్ని తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ డా.కంభంపాటి సాంబశివమూర్తి మాట్లాడుతూ భగవద్గీత మానవుని జీవితానికి ప్రసాదించిన గొప్ప నిధి అని వివరించారు. అందరూ గీతా పఠనం చేయాలని సూచించారు. తదనంతరం విశ్వవిద్యాలయ అకాడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల మాట్లాడుతూ మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపేదే ఈ యొక్క భగవద్గీత అని వివరించారు.అనంతరం నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మలేషియా ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్ డా.నారాయణ స్వామి మాట్లాడుతూ తెలుగు భాష గొప్ప భాషని, జాతీయ స్థాయిలో తెలుగు, సంస్కృతి, సంస్కృతాలకు సంబంధించిన గొప్ప గొప్ప విశేషాలను నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం వాగ్వర్ధిని పరిషత్ కోఆర్డినేటర్ డా.భరత్ భూషణ్ రథ్ సంస్కృతాధ్యయనం ద్వారా గీతా సారాంశం



తెలుసుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు డా.శ్రీరాం బాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం సహకారంతో ఈ కృష్ణం వందే జగద్గురు కార్యక్రమాన్ని నిర్వహించమని తెలియజేశారు. అనంతరం ఆయన నేషనల్ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ద్వారా ఇచ్చిన ప్రశంసా పత్రాన్ని సభాముఖంగా అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం అంతటికి నోడల్ ఆఫీసర్గా విశ్వవిద్యాలయం అనువాద విభాగం అధ్యాపకులు, ఎ.పి.ఆర్.ఓ డా.కనపాల కుమార్ వ్యవహరించి కార్యక్రమనంతటిని దిగ్విజయంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణునికి నృత్య ప్రదర్శనతో పాటుగా గీతా పారాయణం చేయడం జరిగినది. తిరుపతి నగరంలోని విభిన్న పాఠశాలల నుండి కళాశాలల నుండి ప్రత్యేకించి శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల నుండి విద్యార్థినులలు విచ్చేసి శ్రీకృష్ణుని యొక్క గొప్పతనాన్ని గీతా సారాంశాన్ని తెలుసుకొనే నృత్య ప్రదర్శనతో, గీతా పారాయణంతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# పులివెందులతో సహా ఒంటిమిట్టలో తెలుగుదేశం జెండా ఎగరేస్తాం

**తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేందర్ నాయుడు**

**పులివెందులకు నీళ్లు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు గారిదే**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పులివెందులతో సహా రాయలసీమ ప్రాంతాలకు నీరు అందించి, రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. అలాగే సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్, అన్న క్యాంటీన్ ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోడ్స్, మినీ గోకులం ద్వారా పాడి రైతులకు భరోసా, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మెగా డీఎస్సీ, కార్యక్రమాలతో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తుంది. ఈ అభివృద్ధిని మరింత ప్రోత్సహించే విధంగా ఇప్పుడు జరుగుతున్న ఉప ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు



వేయండిదపులి వెందుల, ఒంటిమిట్ట, మండలం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిలను గెలిపించండి. అభివృద్ధికి సహకరించం డిలిఅని ఆయన అన్నారు.

## జడ్పిటిసిఅభ్యర్థిగాఇరగంరెడ్డిసుబ్బారెడ్డిగారినిఅత్యధిక మెజార్టీతో గెలిపించండి



**ఒంటిమిట్ట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య ఒంటిమిట్ట మండలం జడ్పిటిసి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి గారిని గెలిపించాలని ఒంటిమిట్టలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గారు. మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా గారు. రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డి గారు. మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు. ఎమ్మెల్యే డాక్టర్ సుధ. జిల్లా అధ్యక్షులు గారి ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న రాయచోటి నాయకులు వైఎస్ఆర్సిపి .రామాపురం. మండలం యాంగ్ డైనమిక్ లీడర్ యూత్ వెంకట సుబ్బారెడ్డి జడ్పిటిసి మసానా వెంకటరమణ. బీసీ సెల్ అధ్యక్షులు విజయభాస్కర్ ఎంపీటీసీ శివశంకర్. స్కూల్ పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ సురేష్ కుమార్ రెడ్డి. పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి గారిని జడ్పీటీసీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించడం జరిగినది...

## కరుడుగట్టిన ఎర్రచందనం స్మగ్లర్ నాగ దస్తగిరి రెడ్డి అరెస్ట్




**వైయస్సార్ కడప జిల్లా ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** జిల్లాలో అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్న చాపాడు పోలీసులు దస్తగిరి రెడ్డి పై రెండు సార్లు పిడి యాక్టు తో పాటు 86 ఎర్రచందనం రవాణా కేసులతో పాటు 34 దొంగతనం కేసులు ఉన్నట్లు విచారణలో వెల్లడి ఇతనితో పాటు మరో 5 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు వీరి వద్ద నుండి 1 టన్ను బరువుగల 52 ఎర్రచందనం దుంగలు, రవాణాను ఉపయోగించిన 2 కార్లు, 1 బైక్ స్వాధీనంఎర్రచందనం అక్రమ రవాణా కు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరికవెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## సర్వేంద్రియానం నయనం ప్రధానం



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** సర్వేంద్రియానం నయనం ప్రధానమని మానవత చైర్మన్ బాలసుబ్రమణ్యం, అధ్యక్షులు టి. ఉమాపతిరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నలంద విద్యానికేతన్ హైస్కూల్ లో మానవత ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర అరవింద్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు ఇందులో. దాదాపు 150మంది వైద్యసదుపాయాన్ని పొందగలిగారు. 28మంది కంటి చికిత్సకు ఎంపికయ్యారు.వీరికి తమ వాహనంలోనే తీసుకెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి స్వస్థలానికి చేరుస్తామని వైద్యులు చెప్పారు. అనంతరం మానవత కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం అన్ని పాఠశాలలో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కల్పించడం, ఆత్మీయ సహకారాన్ని అందించడం,పేద విద్యార్థులకు ఆర్థికంగా ఆదుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మార్చూరి ఫ్రీజర్లను ఉచితంగా ఇవ్వడం,లాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు, త్వరలోనే మానవత కార్యాలయానికి స్థలాన్ని సేకరించాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పక్కీరయ్య, సెక్రటరీ వీరనాగిరెడ్డి, కోశాధికారి రవిశంకర్, ఇ.సి ఎడ్యుకేషన్ హెచ్.సి, శ్రీనివాసులు, పసుపులేటి, ఆంజనేయులు, బోనాల. ధనుంజయ, పలువురు మానవత సభ్యులు పాల్గొన్నారు.

## మంచాలమ్మ దేవస్థానంలో వైభవంగా వరలక్ష్మీ వ్రత మహోత్సవం



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా రాయచోటి నారాయణరెడ్డి పల్లెలో వెలసిన అమ్మలగన్నమ్మ ఆదిపరాశక్తి శ్రీ మంచాలమ్మ దేవస్థానంలో వరలక్ష్మి వ్రతం అతి వైభవంగా జరిగింది ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ స్వామి అజయ్ స్వామి సునీల్ స్వామి ఉదయం అమ్మవారికి నవ కలశాభిషేకం నిర్వహించారు అమ్మవారి అలంకరణ పూర్తయిన తర్వాత ఉదయం 11 గంటలకి వరలక్ష్మి వ్రత ప్రారంభించడం జరిగింది వరలక్ష్మి వ్రత మహత్యం కథ భక్తాదులకు ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు ఎంతో సరళంగా ప్రధాన అర్చకులు భక్తాదులకు వరలక్ష్మీ వ్రత విధానాన్ని తెలియజేయడం జరిగింది తదనంతరం అమ్మవారిని భక్తులందరూ దర్శించుకుని తీర్థ ప్రసాద వినియోగం పూర్తి కాగానే శానంపల్లి వెంకటరెడ్డి విజయమ్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని భక్తాదులకు ఏర్పాటు చేశారు ఆలయ వ్యవస్థాపకులు జి.రామాంజలమ్మ రమణయ్య దంపతులు అన్న దాతల ను సత్కరించారు తదనంతరం అమ్మవారికి పూలదాత అయినటువంటి రామ్మోహన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఆలయ వ్యవస్థాపకులు సత్కరించడం జరిగింది. దాదాపు వందలాదిమంది భక్తాదులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు

# అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి.

**పోడూరు // ఆచంట, ఆగస్టు 10,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు .పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలంలో పెనుమంచిలి, ఆచంట వేమవరం, గ్రామాల్లో ఆదివారం అమరవీరులు కామ్రేడ్ నార్గన నరసింహమూర్తి, పంది నరసింహమూర్తి, కరుటూరి సత్యనారాయణ, వర్ధంతి మహాసభ వేడుకలు సిపిఎం మండల శాఖ కార్యదర్శులు సిర్రా నరసింహమూర్తి, గుత్తుల రంగారావు అధ్యక్షతన జరిగాయి. ముందుగా ఆచంట వేమవరం గ్రామంలో కరుటూరి సత్యనారాయణ స్థూపం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, పార్టీ జెండా ఆవిష్కరించారు, పెనుమంచిలి గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తలుపూరి బుల్లబ్బాయి జెండా ఆవిష్కరించారు. సందర్భంగా జరిగిన వర్ధంతి కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపే పాలకవర్గాల నుంచి ప్రజలని విముక్తి చేయడానికి ప్రజా పోరాటాలను ఉధృతం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. హిందుత్వ పేరుతో పాలకులు ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేట్ కంపెనీలు లూటీ చేసేందుకు వీలు కల్పిస్తున్నాయని మండిపడ్డారు. దీనిలో భాగంగానే కార్పొరేట్ కంపెనీలకు అత్యంత విలువైన వ్యవసాయ భూములు అప్పనంగా కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. విద్యుత్ బారాలు ప్రజల్ని ఇక్కట్లకు గురిచేస్తున్నాయని, స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని ప్రసారం చేపట్టిన ప్రభుత్వ నేతలు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తూ ప్రజలను దగా స్తున్నారని ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని, బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వం భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టి దోచుకోవడానికి ఎంత తొందరగా అనుమతులు ఇవ్వాలన్న ద్వేష తప్ప మ?ఇవ్వాలన్న ద్వేష తప్ప మరో పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటం చేసే పార్టీకి ప్రజలంతా అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కంటి కృష్ణమూర్తి, పిచ్చెటి సత్యనారాయణ, కొండేటి సత్యనారాయణ, గే ద్దాడ త్రిమూర్తులు, రాపాక సత్యనారాయణ, మైలే వెంకట్రావు,



జిల్లెల్ల కృష్ణమూర్తి, సిర్రా విగ్నేశ్వరుడు, మానుకొండ వీర్రాజు, వర్ధనపు శ్రీరాములు, నార్గన నరసింహమూర్తి కుమారులు విజయ్, శ్రీనివాసరావు, మరియు కరుటూరి సత్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చీరాలలో శక్తి టీంకి రాఖీలు పోలీసులను కుటుంబ సభ్యులుగా భావించిన మహిళలు

**బాపట్ల ఆగస్టు 10 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**ంరాఖీ పండుగ అంటే అక్కాచెల్లెమ్మలు అన్నదమ్ములకు కట్టే పవిత్ర బంధం గుర్తుకు వస్తుంది. కానీ, ఈసారి బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో ఆ బంధం కొత్త అర్థం సంతరించుకుంది. చీరాల సబ్ డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న శక్తి బృందం సిబ్బందికి పట్టణంలోని మహిళలు స్వచ్ఛందంగా రాఖీలు కట్టి, స్వీట్లు తినిపిస్తూ తమ హృదయపూర్వక కృతజ్ఞతను వ్యక్తం చేశారు.ప్రతిరోజు ఉదయం విధులకు బయలుదేరినప్పుడూ, రాత్రి ఇంటికి చేరే సమయంలోనూ, మా కళ్ల ముందే శక్తి బృందం గస్తీ కాస్తూ ఉండటం మాకు భద్రతా భావన ఇస్తుంది అంటున్నారు గోరంట్ల హాస్పిటల్‌లో పనిచేసే నర్సులు. మార్కెట్‌లో, రద్దీ ప్రదేశాల్లో ఆకతాయిల బెడద తగ్గింది,రాత్రివేళల్లో కూడా ధైర్యంగా వెళ్ళగలుగుతున్నాం అని స్వాతి షాపింగ్ మాల్ మహిళా సిబ్బంది అభిప్రాయపడ్డారు.శక్తి



టీం సబ్ ఇన్స్పెక్టర్ హరిబాబు చెబుతూ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో శక్తి యాప్ ప్రచారం, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు, గస్తీ వంటి



కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈ సేవలపై మహిళల నుంచి వచ్చిన ఈ ప్రేమ, గౌరవం మాకు ఉద్యోగ సంతృప్తి కలిగించింది అన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో చీరాల, ఇంకోలు, అద్దంకి సర్కిల్ శక్తి బృందాలు పాల్గొన్నాయి. ఆ రోజున, పోలీసు ప్రజల మధ్య ఒక భావోద్వేగ బంధం, రాఖీ తంతు రూపంలో మరింత బలపడింది.

## బాపట్ల మండలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం


ఫాగింగ్ యాక్షన్ ప్లాన్



**బాపట్ల ఆగస్టు 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాపట్ల మండలం పడమర బాపట్ల మరియు అడవి గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఆదివరం ఫాగింగ్ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఫాగింగ్ మిషన్‌ల లభ్యత మేరకు ప్రణాళికాబద్ధంగా ఫాగింగ్ చేపట్టేందుకు పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే సూచనలు జారీ చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో జి. రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పారిశుధ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు రవి, సారధి మరియు మార్కెట్ చైర్మన్ కవూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల సోషల్ మీడియాలో పోస్టింగులపై కఠిన చర్యలు

కడప ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్



**వైఎస్ఆర్ కడప జిల్లా ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ఈ నెల 12న పులివెందుల, ఒంటిమిట్ట పోలింగ్ కోసం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు కడప ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. రెండు ప్రాంతాల్లో 1100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పులివెందులపై మరింత నిఘా పెట్టినట్లు చెప్పారు. ఇక్కడి జడ్పీటీసీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలన్నీ అత్యంత సమస్యాత్మకమని పేర్కొన్నారు. ఈ కేంద్రాల వద్ద ఆర్మ్ డ్ పోలీసులతో బందోబస్తు ఉంటుందని చెప్పారు."పులివెందులలో ఇప్పటికే 500 మందికి పైగా రౌడీషీటర్లను బైండోవర్ చేశాం. అనుమానిత వ్యక్తులను పోలింగ్ రోజున గృహనిర్బంధం చేస్తాం. మీడియాపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచుతాం. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే వదిలిపెట్టం. ఈరోజు సాయంత్రం 5 గంటల తర్వాత 2 మండలాల్లో స్థానికేతరులు ఉండకూడదు" అని ఎస్పీ తెలిపారు.

## 12 తేదీ నాయి బ్రాహ్మణులు థాంక్యూ సీఎం సార్ ప్రోగ్రామును జయప్రదం చేద్దాం

**పాలకవీటి విజయ కుమార్ ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్**

**( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 10 కర్నూలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణులకు సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగింది, ఈ సందర్భంగా కర్నూలు, పాణ్యం కోడుమూరు, డోన్, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, ఎమ్మిగనూర్,ఆదోని, ఆలూరు పత్తికొండ, ఆత్మకూరు, మంత్రాలయం, బనగానపల్లె నియోజవర్గాల నాయి బ్రాహ్మణ అధ్యక్షులు, మరియు సంఘం పెద్దలు అందరూ ఐక్యమతంగా మేళా తాళాలతో, ఘనంగా మన గౌరవనీయులైన సీఎం. నారా



చంద్రబాబు నాయుడు చిత్రపటానికి సెలూన్ షాపుల యందు పాలాభిషేకం చేసి, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది,

## ముస్లింల అభివృద్ధి సంక్షేమమే చంద్రబాబునాయుడు ధ్యేయం

**ముస్లింలు సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు నాయుడు గారి లక్ష్యం**

**హసన్ భాష రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్**



**రాయచోటి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** హజ్ యాత్రికులు పవిత్ర స్థలం మక్కాకు వెళు న్నారు కాబట్టి వారు సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు నాయుడు గారి ధ్యేయమని హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష గారు పేర్కొన్నారు.ఆదివారం నాడు మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు మంత్రిగారి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషాతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ముస్లింల అభివృద్ధి సంక్షేమం గురించి జగన్మోహన్ రెడ్డి గారు పట్టించుకోలేదని ముస్లింల అభివృద్ధి సంక్షేమం కేవలం తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి వల్లే జరిగిందని తెలిపారు హజ్ యాత్రి కులకు విజయవాడ ఎంబర్ కేషన్ నుండి వెళ్లే వారికి లక్ష రూపాయలు సబ్సిడీ ఇస్తానని చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చారని తెలిపారు ఇది చంద్రబాబు గారికి ఉన్న గొప్ప మనసు అని పేర్కొన్నారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి. గారు మాట్లాడుతూ. తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే ముస్లింలకు షాది ఖానాలు ఈద్గాలకు ప్రహరీ గోడలు మరి స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు నిర్మించింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని తెలిపారు దుల్హన్ పథకం కింద అప్పట్లో 50 వేల రూపాయలు ఇమామ్ మోజోన్లకు వేతనాలు ఇచ్చింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అని చెప్పారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలను పూర్తిగా విస్మరించిందని చెప్పారు రాయచోటి నియోజకవర్గం లో కూడా షాదీ ఖానాలు స్మశాన వాటిక ప్రహరీ గోడలు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చింది కూడా ఒక తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అని తెలిపారు అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ముస్లిం సహోదరులు హజ్ యాత్రకు వెళ్లాలంటే బొంబాయి కి వెళ్లి నానా ఇబ్బందులు పడి వ్యయ ప్రయాసలకు గురి అయ్యి చాలా కష్టపడే వారిని వారి యాత్ర సులభతరం చేసేందుకు అప్పట్లోనే గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హైదరాబాద్ నాంపల్లి నందు 12 అంతస్తుల భవనం నిర్మించి మరియు హైదరాబాద్ నుండి నేరు గా జిద్దా వరకు విమాన సౌకర్యం కల్పించిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు అనంతరం రాష్ట్ర విభజన తర్వాత కూడా విజయవాడలో ఒకహజ్ హౌస్ మరియు కడపలో హజ్ హౌస్ నిర్మించింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అని తెలిపారు ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ అధ్యక్షులు ఫజిలే ఇలాహి మత పెద్దలు గౌస్ మౌళి సాబ్ జమాయిత్ ఉల్మాయేహింద్ రాయలసీమ సెక్రెటరీ ఇందాద్ మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు హసన్ భాష తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ ఖాదర్ మోహిదీన్ రాష్ట్ర లీగల్ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి యూసుఫ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మండి మహబూబ్ భాష తెలుగు యువత నాయకుడు తబ్రేజ్ . భాష తెలుగుదేశం పార్టీ నాయకులు షాహుల్ రోఫా హైదర్ .రఫీ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో దళిత విద్యార్థులను అసభ్య పదజాలంతో దూషించిన ప్రిన్సిపల్ సాయి దివ్య పై మండిపడ్డ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు.

మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోనమాల ఖాదర్ వల్లి గారు .

దళిత బాలికలపై కుల వివక్షత చూపుతూ బాలికలతో ప్రిన్సిపల్ వ్యవహరించిన తీరును ఖండించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు..

దళిత విద్యార్థుల పట్ల కుల వివక్షత చూసి వారిని కొట్టిన ప్రిన్సిపల్ సాయి దివ్య తీరును ప్రశ్నించిన సోషల్ టీచర్ రామకృష్ణమ్మను కూడా వేధిస్తున్న ప్రిన్సిపల్ సాయి దివ్యను వెంటనే విధుల నుండి తప్పించాలని డిమాండ్ చేసిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు

ఎవ్వరు ఈ ప్రిన్సిపాల్ ఎక్కడ నుచ్చి వచ్చింది ఎలా జాబ్ వచ్చింది పూర్తి గా వివరాలుతో జిల్లా కలెక్టర్ గారి ని కలవనున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** 2023లో కేజీబీవీ టీచర్స్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ వచ్చింది ఆ నోటిఫికేషన్ కొరకు అర్హులైన వారు అందరూ ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టుకున్నారు ఆ నోటిఫికేషన్ లో ప్రిన్సిపల్ కేటగిరీలో వీరబల్లి కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ సాయి దివ్య అప్లికేషన్ చేసుకోలేదు ఆమె 1:3మెరిట్ లిస్టులో గాని సర్టిఫికెట్ వెరిఫికేషన్ లిస్ట్ లో గాని లేదుఆమె అపాయింట్మెంట్ లెటర్ కూడా 2023 డిసెంబర్ లో ఇచ్చారు.. ఈ రిక్రూట్మెంట్లో అర్హులైన వారికి జులైలోనే పోస్టింగులు ఇచ్చారు.రిక్రూట్మెంట్ ప్రాసెస్ లో భాగంగా అకాడమిక్ మెరిట్ 80 మార్కులు ఇంటర్వ్యూలో 20 మార్కులు తీసుకొని మెరిట్ లిస్టు తయారు చేయబడును ఆ లిస్టులో కూడా సాయి దివ్య లేదు 2023లో వదిలిన కేజీబీవీ రిక్రూట్మెంట్ లో అప్లికేషన్ వేయని వెరిఫికేషన్ లో మెరిట్ లిస్టులో లేని ఈమెకు ఎలా ప్రిన్సిపాల్ పోస్టింగ్ ఇచ్చారనే అనే అంశాలపై జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఈ అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లను ఉన్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు.అవసరమైతే ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి దృష్టికి కూడా తీసుకువెళ్తామన్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ గారు.

## ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బలిజ సంఘం నాయకులు ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**ఒంటిమిట్ట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట మండలం, కల్లా వీధి, నరసన్నగారిపల్లిలో బలిజ సంఘం నాయకులు మరియు కార్యకర్తలు ఏర్పాటు చేసుకున్న ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు మరియు టిడిపి అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డి ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఒంటిమిట్టలో ఉన్న బలిజ సంఘం నాయకులు కార్యకర్తలను ఆర్థికంగా అన్నివిధాల అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఒంటిమిట్టలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం కోసం సంఘంనాయకులంతా సమన్వయంతో కలిసి పనిచేయాలినీ కోరారు.

## ఆజాది కా అమృత మహెూత్సవ్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

శ్రీయుత జిల్లా కలెక్టర్ అన్నమయ్య జిల్లా వారి ఆదేశానుసారం,

**రాయచోటి ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** రాయచోటి మండల పరిధిలోని అందరూ గ్రామ ప్రత్యేక అధికారులకి, ప్రత్యేక అధికారుల సిబ్బందికి అనగా వెలుగు సిబ్బంది, సిబ్బంది, సిబ్బంది, ఆశా వర్కర్లు, ఇతరులు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి తెలియజేయు విషయం ఏమనగా సోమవారం 11.08.2025 వ తేదీ ఉదయం 09:00 గం లకు మదనపల్లి- చిత్తూరు రోడ్డు చెక్ పోస్టు శివాలయం జంక్షన్ వద్ద జరుగు హర్ ఘర్ తిరంగా ర్యాలీ కి తప్పకుండా హాజరు కావాలని ఆదేశించి ఉన్నారు. ఈ కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ అన్నమయ్య జిల్లా వారు, గౌరవ రవాణాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు హాజరవుతారు కావున పైన తెలియజేసిన సిబ్బంది అందరూ తప్పక హాజరు కావలసినదిగాతెలియజేయడమైనది.

## నూతన రాగమయూరి కోహినూర్ వెంచర్ ను ప్రారంభించిన కే జే రెడ్డి..



**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు ఆగస్టు10** ఎంతో అభివృద్ధి చెందుతుందన్న కర్నూలు నగరంలో పెట్టుబడి పెడితే భవిష్యత్తు లో ఎంతో మేలు జరుగుతుందని రాగమయూరి బిల్డర్స్ అధినేత కేజే. రెడ్డి తెలిపారు. కర్నూలు నడిబొడ్డున్న నూతనంగా ఏర్పాటు చేసిన రాగమయూరి కొహినూర్ వెంచర్ ను ఆయన ప్రారంభించారు. కర్నూలు నగరంలోనే ఏర్పాటు చేసిన ఈవెంచర్ లో ప్లాట్లు కొన్నవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని కేజే. రెడ్డి తెలిపారు. అన్ని వసతులతో కొహినూర్ వెంచన్ అభివృద్ధి చేశామని కష్టమర్లు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కర్నూలు కు హైవే, రైల్వే, విమానాశ్రయం ఉన్నాయని ఇక్కడ పెట్టుబడులు పెట్టి భూమి కొన్నవారికి రెట్టింపు లాభాలు ఉంటాయన్నారు. కష్టమర్లకు రాగమయూరి బిల్డర్స్ యాజమాన్యం అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని కేజే.రెడ్డి తెలిపారు.

## బాపట్లలో గౌడ్ సమాజం సంబరాలు

సీఎం నిర్ణయంపై పాలాభిషేకం



**బాపట్ల ఆగస్టు 10 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో గౌడ్ సమాజం ఆనందోత్సాహంతో పాలాభిషేకం నిర్వహించింది. కల్లుగీత కార్మికులకు 10 పర్సెంట్ రాయితీ ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతగా, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. రాష్ట్రంలో 850 బార్లలో 85 బార్లు గౌడ్ సంఘీయులకు కేటాయించడం, లైసెన్స్ ఫీజులో 50 పర్సెంట్ సడలింపు ఇవ్వడం, చెట్టు పన్ను రద్దు చేయడం, పెన్షన్, సామాగ్రి సాయం వంటి పథకాలు గౌడ్ కార్మికుల ఆర్థికాభివృద్ధికి దోహదం చేశాయని గుర్తుచేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ, మా కష్టానికి గౌరవం ఇచ్చిన ఈ నిర్ణయం చరిత్రలో నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ పెద్దలు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల గొంతుకై పనిచేద్దాం

**చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా**

**అధికారపక్షంలో ఉన్నప్పుడు మరో విధంగా ఉంటారు**

**కేంద్రంలో రాష్ట్రంలో అంతా ఆర్ఎస్ఎస్ అజెండ అమలు .... కె రామకృష్ణ**

**( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 10 కర్నూలు జిల్లా** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుకై పనిచేస్తున్నందునే ప్రజల ఆదరిస్తున్నారని కేంద్రంలో రాష్ట్రంలో నరేంద్ర మోడీ – అమిత్ షా ఆర్ఎస్ఎస్ అజెండ అమలుచేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. అదివారం పున్నమి ఫంక్షన్ హాల్ నందు రెండురోజుల పాటు జరుగుతున్న సీపీఐ 24వ జిల్లా మహాసభలలో రెండవరోజు ప్రతినిధుల సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ ప్రతినిధుల సభకు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాసాహెబ్, విరూపాక్షి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పీశ్రావణి లు అధ్యక్షత వర్గంగా ఉన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్రసహాయకార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్యలున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు అంతటా కమ్యూనిస్టుపార్టీలను ఆదరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నిత్యం కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, శ్రామికలు, మహిళల పక్షాన నిలిచి వారి వాణి వినిపిస్తుందుననే వారు మన వైపు ఉన్నారన్నారు. పార్టీ బలోపేతం కావాలంటే ప్రజాసంఘాలు బలంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్, రైతుసంఘం మహిళాసమాఖ్య, బలోపేతం చేయాలన్నారు. ప్రతి కార్యక్రమాన్ని గ్రామస్తాయి తీసుకువచ్చేందుకు దృష్టిసారించాలన్నారు. పేరుకే కూటమి ప్రభుత్వమైన అంతా మోదీ అమితాలు ఆర్ఎస్ఎస్ అజెండా అమలు చేస్తున్నారని విమర్శించారు. లౌకిక పార్టీలు ఇండియా కూటమి ద్వారానే వీటిని ఎదుర్కొన వలసి ఉందన్నారు. సెప్టెంబరు 21 నుండి 25 వరకు చండీఘర్ లో జరుగు సీపీఐ జాతీయ మహాసభల అనంతరం ఉద్యమాలకు సిద్ధమైతామన్నారు. ఒంగోలులో ఆగస్టు 23నుండి 25 వరకు



జరుగు రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర పరిణామాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారం చేపట్టిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ప్రతిపక్షంలో ఉండగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేఖించిన చంద్రబాబు నాయుడు అధికారం వచ్చిన తరువాత దానిని అడ్డుకోవడంలో విఫలమయ్యారన్నారు. వేలాది మంది కార్మికులను, ఉద్యోగులను నేడు తొలగిస్తున్నారన్నారు. ఇద్దరు మంత్రులు మిట్టల్ స్టీల్ కంపెనీకి అనుమతులు అడగడం దారుణమన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించినా పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచనని చెప్పి నేడు 15,485 కోట్ల భారం ప్రజలపై మోపారన్నారు. స్మార్ మీటర్లు వద్దని చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తరవాత స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ఆర్టీసి, నీటి జలాలు కూడా ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎటువంటి ఉపయోగం లేని బానకచర్ల ప్రాజెక్టును 82వేల కోట్ల ఖర్చుచేయాలని చూస్తున్నారని జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే సరిపోతుందన్నారు. 2029 కల్లా పేదరికం లేని రాష్ట్రంగా మారుస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కర్నూలు జిల్లా వెనుకబడిన జిల్లాగా మిగిలి పోయిందన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన కర్నూలు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడం లేదని, జిల్లా వెనుకబాటు తనం పోవాలంటే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, హైకోర్టు బేంచ్ ఏర్పాటు చేయాలని, పరిశ్రమలు తీసుకు రావాలి వీటి సాధన కోసం సీపీఐ చేసే పోరాటాల్లో



తాను వెంట ఉంటానన్నారు. నిస్వార్థపరుడు కామ్రేడ్ దానరి నాగభూషణం నీతి నిజాయితీ, నిస్వార్థపరుడు కామ్రేడ్ దాసరి నాగభూషమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కొనియాడారు. ఆదివారం సీపీఐ జిల్లా మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రతినిధుల సభలో కామ్రేడ్ దాసరి నాగభూషణం శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాగభూషణం చిత్రపటానికి రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్యలు నాగభూషణం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నాగభూషణం విద్యార్థి దశ నుండి వామపక్ష భావాలు ఆకర్షితులై ఉ ద్యమాల్లోకి వచ్చారన్నారు. విద్యార్థి సంఘాల నాయకునిగా జాతీయస్థాయిలో పనిచేసినా నూజివీడులో సీపీఐ నాయకుడుగా పనిచేసి ఎమ్మెల్యేగా పోటీచేశారన్నారు. అనంతరం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా, జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా అంచలంచలుగా ఎదిగి రాజ్యసభ సభ్యులుగా పనిచేశారన్నారు. వారి బంధువుల భూములను కూడా ఉద్యమం చేసి పేదలకు పంపిణీ పంపిణీ చేయించారన్నారు, చంద్రరాజేశ్వరరావు ఫౌండేషన్, విశాలాంధ్ర అభివృద్ధికి పనిచేశారని కొని౦ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, ఆవుల శేఖర్, ఎన్ లెనిన్ బాబు జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ ప్రజాసంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శులు

## జిల్లా కార్యవర్గ సభ్యులు



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 10** కర్నూల్ నగరంలోని పున్నమి ఫంక్షన్ హాల్ నందు జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు జిల్లా 24 మహాసభలలో కర్నూలు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ బి గిడ్డయ్య, సహాయ కార్యదర్శులుగా ఎస్ మునెప్ప, నక్కి లెనిన్ బాబు, తోపాటు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా జగన్నాథం, నబి రసూల్, మద్దిలేటి శెట్టి, రాజా సాహెబ్, రామకృష్ణారెడ్డి, లలితమ్మ, శ్రావణి రెడ్డి, పంపన్న గౌడు, భాస్కర్ యాదవ్, జి చంద్రశేఖరు, రంగన్న, విరుపాక్షి, కారుమంచి సుదర్శనం, కె శ్రీనివాసులు బి రాజు, కార్యవర్గ సభ్యులు, 65 మంది జిల్లా సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు గారు ప్రకటించారు, ఈ నూతన కమిటీ జిల్లాలో ప్రజా సమస్యల పైన జిల్లా సమగ్ర అభివృద్ధి నిరంతరం పోరాడుతుందని తెలిపారు

## ఉత్తమ జర్నలిస్టు రాష్ట్ర అవార్డు గ్రహీత గేదెల మాధవరావుకు ఘన సత్కారం.



**పాతపట్నం ఆగస్టు 10 ప్రజా జ్యోతి న్యూస్..** మెళియాపుట్టి మండలం ఆంధ్రజ్యోతి విలేకరి గేదెల మాధవరావు మోటూరు హనుమంతురావు స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న సందర్భంగా పాతపట్నం ప్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక షిరిడీ గిరి క్షేత్రంలో మాధవరావును ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు పోలాకి వెంకటరమణ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను మన పత్రికల ద్వారా వివరణాత్మకంగా భావాన్ని వ్యక్త పరుస్తూ కథనాన్ని రాసి ప్రభుత్వ స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేయటం జర్నలిస్ట్ వృతి ధర్మమని అన్నారు,రాష్ట్రంలో మన జిల్లా లో మన నియోజక వర్గం మన జర్నలిస్ట్ మాధవరావు కు అవార్డ్ రావటం గర్వకారణమని అన్నారు, ఈనాడు శేఖర్ మాట్లాడుతూ ఎంత సేపు భజన వార్తల కన్నా ఎవరు రాయని మారుమూల ప్రాంతాల్లో ప్రజల సమస్యలు తమ కథనాలు, శీర్షికల ద్వారా ప్రభుత్వాన్ని కదిలించే విధంగా వివాదాలకు తావులేకుండా వార్తలు రాసిన వారికి ప్రజల్లో గుర్తింపు పొందుతారని అలాంటి వార్తలకు ప్రాధాన్యత ఇస్తూ మాధవరావు గిరిజనుల దుర్భర జీవిత పరిస్థితులు, విద్య, వైద్యం, సమాచార సంబంధాలు రాకపోకల సమస్యలను కళ్లకు కట్టేలా వర్ణిస్తూ ఇచ్చిన కథనాలకు ఈ అవార్డు ఇచ్చినట్టు తెలిపారు. 'ఈ కష్టాలు ఇంకెప్పుడు తీరేను?.. కౌలు రైతుల కష్టాలు.. వసతి గృహాల పరిస్థితి మారేనా?.. కూరగాయలు ఇవ్వట్లే.. బిడ్డకు అభయమేదీ?.. అమలు కాని గిరిజన చట్టాలు.. హలో హలో వినిపించడం లేదు.. ఒకే ఊరు రెండు రాష్ట్రాలు.. భూములున్నా హక్కు లేదు' వంటి శీర్షికలతో పలు కోణాలలో మాధవరావు రాసిన కథనాలకు ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ పాతపట్నం ప్రెస్ క్లబ్ తరఫున నన్ను సన్మానించడం చాలా ఆనందంగా ఉందని విలేకరుల వృత్తి కత్తిమీద సాము లాంటిదని,నిజాయితీగా వాస్తవాలు వార్తలు గా రాసేటప్పుడు కొంతమందికి పడదని దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాస్తవాలను వెలుగులోకి తేవాలని అన్నారు. నేను మీలాంటి వాడినే నని సంఘటనలు జరిగిన ప్రదేశానికి వెళ్లి అక్కడ వాస్తవాలను సేకరించి వాటిని ప్రజలకు అర్థమయ్యే విధంగా మలచి కథనాలు రాయాలని, మనకు అర్థం కాకపోతే సీనియర్ జర్నలిస్టును అడిగి తెలుసుకోవాలని విషయాన్ని గ్రహించి అప్పుడు శీర్షిక ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా వార్తా కథనాలను వ్రాయాలని అప్పుడే ప్రజలు హర్షిస్తారని తద్వారా మనకు గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం ప్రెస్ యూనియన్ సభ్యులు ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు పోలాకి వెంకటరమణ,పాతపట్నం ప్రెస్ యూనియన్ అధ్యక్షుడు రావాడ అశోక్ కుమార్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గుడిమెట్ల శ్రీనివాసరావు, ఎస్. శేఖర్, కే.రవి కుమార్, రౌతు రాజేష్ కుమార్, మోహన్, కోట్ని శ్రీను, లండ అప్పన్న, తమ్మిరెడ్డి జగన్మోహనరావు, సంతోష్కుమార్, అనిల్,కే. సోమేశ్వరరావు, రమేష్ నాయుడు, నరేశ్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షుని కలిసిన కార్యవర్గ సభ్యుడు రాజన అప్పారావు..



**పాతపట్నం ఆగస్టు 10 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం భారతీయ జనతా పార్టీ క్యాంపు కార్యాలయం లో రాజన అప్పారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గా సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు కు మర్యాదపూర్వకంగా కలిసారు, ఆయనతో పాటు పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి, పూర్వ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అమర చిరంజీవి ఉన్నారు.

## పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**6 చెక్ పోస్టులతో పాటు 3 బార్డర్ చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు**




**పులివెందుల ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** 12 న పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అద్దాలమర్రి బార్డర్ చెక్ పోస్ట్, అంబక పల్లి బార్డర్ చెక్ పోస్ట్, పార్నపల్లి బార్డర్ చెక్ పోస్ట్ లతో పాటు కణం పల్లి చెక్ పోస్ట్, నలగొండు వారి పల్లి, రాయలాపురం, చందమామ దాబా, అలవలపాడు రోడ్ సర్కిల్, ఎర్రిపల్లి చెక్ పోస్ట్ ల వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది వాహనాలను అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తర్వాతే అనుమతిస్తున్నారు. పెద్దమొత్తంలో నగదు, బంగారు లేదా ఇతర విలువైన వస్తువులు, మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టే వస్తువుల తరలింపుపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచారు.జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

## సిరిపురం తేజేశ్వరావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ లోకి చేరికలు..



**పాతపట్నం ఆగస్టు 10 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం భారతీయ జనతా పార్టీ క్యాంపు కార్యాలయం లో ఆదివారం నాడు కొత్తూరు మండలం మాతల పంచాయతీలోగల పట్టా శివ, బైరెడ్డి మల్లేష్, పట్టా వాసుదేవరావు, పట్టా బాలరాజు, ముప్పిడి రఘు అనే యువకులు శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు చేతులు మీదుగా బీజేపీ కండువాలు కప్పి పార్టీ లోకి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ నరేంద్రమోదీ పరిపాలన నచ్చి ఈ పార్టీ లోకి జాయిన్ అయ్యామన్నారు.ఈ రాష్ట్రానికి బీజేపీ అనేక రూపాలలో అభివృద్ధికి నిధులు అందిస్తోందని దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బాగున్నాయని, ఈ రాష్ట్రం లో బీజేపీ పార్టీ సొంతంగా అధికారం లోకి రావాలని అన్నారు. ఈ దేశానికి బీజేపీ లాంటి పార్టీ యే అధికారంలో ఉండాలని యువకులు అన్నారు. కొత్తూరు మండలం లో పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తూరు మండల అధ్యక్షుడు బురడా భాస్కరరావు, పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు దుక్క శ్రీకాంత్ రెడ్డి,బడియాల.బాబురావు, అనుమంచిపల్లి. దుర్గాప్రసాద్, ఆనంద్, జాన్ కటారి తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఆగస్టు 11న**



**బాపట్ల ఆగస్టు 10 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఆగస్టు 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం, ప్రతి మండల రెవెన్యూ కార్యాలయాలు, రేపల్లె మరియు చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో జరుగనుంది. అర్జీదారులు తమ వినతులు ఆన్‌లైన్‌లో (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, తమ అర్జీ స్థితి లేదా సంబంధిత సమాచారాన్ని తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబుల్ వన్ డబుల్ జీరో)కు నేరుగా కాల్ చేయవచ్చన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రాజీవ్ గాంధీ కాలనీలో సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు వేగవంతం



**బాపట్ల ఆగస్టు 10 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశాల మేరకు బాపట్ల మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి. గ్లోరియా ఆదివారం సాయంత్రం 3వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీని పర్యటించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలను కమిషనర్ వివరించారు. పట్టణంలో ప్రతిరోజూ ఫాగింగ్, యాంటీ లార్వల్ పిచికారీ, నీటి కుంటల్లో గంబూషియా చేపల విడుదల, డ్రైనేజీలలో మట్టి పూడికల తొలగింపు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక చెరువులో నిల్వ నీటిని మోటార్ల సహాయంతో డ్రైనేజీకి తరలిస్తున్నామని, వర్షాకాలంలో చెరువు పూడికతో సమస్య శాశ్వత పరిష్కారం కానుందని చెప్పారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగల కుటుంబాలు ముంపు, డెంగ్యూ, మలేరియా వంటి సమస్యలతో బాధపడుతున్న నేపథ్యాన్ని కూడా కమిషనర్ ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డీవో పి. గ్లోరియా కాలనీవాసులతో మాట్లాడి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వలను తొలగించడం వంటి సూచనలు చేశారు. అత్యవసర అనారోగ్య పరిస్థితుల్లో ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలన్నారు. సచివాలయ ఎన్ఎంలు, ఆశావర్కర్లు గృహాలను సందర్శించి అవగాహన కల్పిస్తారని తెలిపారు.

## పట్టణ మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు

**: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్**

**సిపిఐ పట్టణ నూతన కమిటీని ఎన్నిక చేసిన జగదీష్**

**సిపిఐ పట్టణ కార్యదర్శిగా రెండోసారి ఎస్.గోపీనాథ్ ఎన్నిక**

**పట్టణ సహాయ కార్యదర్శిగా మూడవసారి ఎస్ఎండి గౌస్ ఎన్నిక**



**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** శనివారం సిపిఐ గుంతకల్లు పట్టణ 14వ మహాసభ విజయవంతం అయిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని బిపి పకీరప్ప కార్యాలయంలో విజయోత్సవ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ పాల్గొని పథకావిష్కరణ చేశారు. మృతువీరులకు పాత గుంతకల్లు అమ్మాలి నాయకులు చితాంబరం కి నివాళులర్పించారు. అనంతరం ప్రతినిధుల కామ్రేడ్ డి.జగదీష్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్నటువంటి కొన్ని సమస్యలను పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దాంట్లో భారత కమ్యూనిస్టు పార్టీ నూతన నాయకత్వంపనిచేయాలని గుంతకల్లు నెలకొన్న మిల్లు పరిశ్రమను కుటిరి పరిశ్రమగా ఏర్పాటు చేయాలా, గుంతక ల్లు నుంచి గుత్తి బైపాస్ లైన్ లోనే వెంటనే ప్రారంభించాలా, ప్రజల యొక్క సమస్యలో భాగస్వాములై వారి యొక్క సమస్యను పరిష్కరించే దిశ పనిచేయాలని తెలిపారు. తదనంతరం నూతన నాయకత్వాని ఎంపిక చేయడం జరిగింది.సిపిఐ పట్టణ కార్యదర్శిగా ఎస్ గోపీనాథ్ రెండవసారి ఎన్నిక,ఎస్ఎండి గౌస్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గా మూడవసారి ఎన్నిక.వీరితో పాటు కార్యవర్గ సభ్యులు. బి.గోవిందు,ఎం.వీరభద్ర స్వామి, బి,మహేష్,దేవేంద్ర, ఓబులేసు,ఈశ్వరయ్య,వాసు దాసరి శ్రీనివాసులు వెంకట నాయక్,ఆహ్వానితులుగా చితాంబరం.గార్లను మరియు కౌన్సిల్ సభ్యులుగా 19 మందిని ఎన్నికైనట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం. వీరభద్రస్వామి,నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రూరల్ కార్యదర్శి,సహకార దర్శి లో రాము రాయల్, రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,ఏఐటియుసి మండల అధ్యక్షులు సురేషు,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప,లాయరు నరసింహా రావు తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమరశీల పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యం

**- ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్.**

**బద్వేల్ ఆగస్టు 10 (ప్రజా జ్యోతి న్యూస్)** రాజీలేని సమరశీల పోరాటాలు యుటిఎఫ్ కే సాధ్యమని యుటిఎఫ్ కడప జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం యుటిఎఫ్ 52 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బద్వేలులోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకాన్ని బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.శివ ప్రసాద్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతలు అప్పారి వెంకటస్వామి, చెన్నుపాటి లక్ష్మయ్య, దాచూరి రామిరెడ్డి ల నేతృత్వంలో ఏర్పాటైన యుటిఎఫ్ నాటినుండి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదన్నారు. గడిచిన 51 ఏళ్లలో విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఎన్నో హక్కులను, సౌకర్యాలను సాధించిపెట్టిన ఘనత ఒక్క యుటిఎఫ్ కే దక్కుతుందన్నారు. అప్రెంటిస్ విధానం రద్దు, రీ గ్రూపింగ్ స్కేల్స్ సాధన, ఉపాధ్యాయ బదిలీలలో పారదర్శకమైన కౌన్సిలింగ్ విధానం, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన వంటి వాటిని సాధించడంలో యుటిఎఫ్ పాత్ర గణనీయమైనదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడమే ఏకైక లక్ష్యంగా యుటిఎఫ్ చేపట్టిన పోరాటాలు చారిత్రాత్మకమైనవని ఆయన పేర్కొన్నారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే లక్ష్యాలతో పని చేస్తున్న యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా పలు సామాజిక కార్యక్రమాల్లో సైతం పాలుపంచుకుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, కరువు కాటకాలు సంభవించినప్పుడు, కరోనా మహమ్మారి విలయ తాండవం చేసినప్పుడు ప్రజలను ఆదుకోవడంలో యుటిఎఫ్ పోషించిన పాత్ర సమాజానికే ఆదర్శవంతమన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా యూటీఎఫ్ సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు పాలకుల విధానాల వల్ల కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్ సౌకర్యం సైతం పాలకుల విధానాల వల్ల కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు యుటిఎఫ్ పోరాటాలు సాగిస్తూనే ఉంటుందన్నారు. యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్.దేవానందం, కె.సుధాకర్ లులి గత ప్రభుత్వం అమలు చేసిన జీవో 117 వల్ల ప్రభుత్వ విద్యారంగం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ నిర్వహణ బాధ్యతల నుండి పాలకులు తప్పుకునేందుకే ఇలాంటి విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలను అమలు



చేసేందుకే ప్రయత్నిస్తున్నదని వారు ఆరోపించారు. పాలకుల విధానాల వల్లే ప్రభుత్వ విద్యారంగం నానాటికి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పే రివిజన్ ను అమలు చేయాల్సిన ప్రభుత్వాలు ఆ వైపుగా కృషి చేయడం లేదన్నారు. వెంటనే 12 వ పిఆర్సీ ని ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అన్ని రకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.కంచి రెడ్డి, ఎస్.మస్తాన్ వలి, ఎస్.బాలయ్య, ప్రసాద్, కె.మురళీ క్రిష్ణ, కొండయ్య , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కు సర్వ సిద్ధం



**పారదర్శకంగా జడ్పిటిసి ఉప ఎన్నికలు**

**ఈనెల 12న జరగనున్న జడ్పిటిసి ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వైయస్సార్ కడప జిల్లా, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఈ నెల 12 న జరగనున్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ పక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని వీసీ హాల్లో పులివెందుల ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పులివెందుల ఒంటిమిట్ట ఉప ఎన్నికలను పకడ్బందీగా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 12న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.. ఇప్పటికే పోలింగ్ సిబ్బందికి మొదటి విడత రాండమైజేషన్ పూర్తి చేసి రెండు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సంబంధించిన మెటీరియల్ను పోలింగ్ కేంద్రాలను పంపించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 10 ఆదివారం సాయంత్రం వరకు ఉప ఎన్నికల క్యాంపెయిన్ సమయం ముగుస్తుందని అభ్యర్థులు, పార్టీలు, ప్రతినిధులు, ఎటువంటి ప్రచారం నిర్వహించడం నిషేధమన్నారు. అలాగే స్థానికేతరులు క్యాంపియన్ లో పాల్గొన్నవారు ఆయా ప్రాంతాల నుంచి బయటికి వెళ్లాలన్నారు. లేనిపక్షంలో మోడల్ కూడా కండక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఓటర్లకు పులివెందుల 95% ఒంటిమిట్టలో 96% పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలినవి ఆదివారం సాయంత్రం లోపల అందజేస్తామన్నారు. గతంలో ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పులివెందులలో 15 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను ఒంటిమిట్టలో 10 క్రిటికల్ పోలీస్ స్టేషన్లను గుర్తించడం జరిగిందన్నారు అక్కడ సిసి కెమెరాల పర్యవేక్షణ, వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ లేని పోలింగ్ స్టేషన్లో వద్ద మైక్రోఅబ్జర్వను నియమించామని తెలిపారు. అలాగే ఉప ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్లో వద్ద త్రాగునీరు మెడికల్ ఎమర్జెన్సీ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామపంచాయతీలు వద్ద పరిధిలో లేని పోలింగ్ స్టేషన్లు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సిస్టం సంబంధించి ఆర్టీసీ ఆటోలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అలాంటి పోలింగ్ బూతుల వద్ద నలుగురు సిబ్బందితో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ నాడు పవర్, క్యూలైన్ మేనేజ్మెంట్ వంటివి పూర్తి స్థాయిలో సిద్ధం చేశామన్నారు ఈనెల 11వ తేదీన ఉదయం పులివెందుల ఒంటిమిట్టకు పోలింగ్ మెటీరియల్ ను అందజేయడం జరుగుతుందన్నారు. హింసాత్మక ఘటనలకు తావు లేకుండా కట్టుతిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ తేదీ నాడు ఐదు గంటల వరకు క్యూలో నిలబడిన వారందరికీ ఓటు వేయడానికి అనుమతి ఉంటుందన్నారు. ప్రజలు పెద్ద వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములకు తరలించడం జరుగుతుందన్నారు ఈనెల 14వ తేదీన స్థానిక మూలాన ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ నందు కౌంటింగ్ ప్రక్రియ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... జడ్పిటిసి ఉపఎన్నికలకు సంబంధించి గత పది రోజులుగా కసరత్తులు ప్రారంభించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా సమస్యాత్మక ప్రాంతాలలో ఆర్మ్డ్ ఫోర్స్ నియమించడం జరిగిందన్నారు రూట్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసుకొని స్టాటిస్టికల్ సర్వే లైన్స్ తో కట్టుదిట్టమైన పటిస్తా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జిల్లాలోని మొత్తం 13 చెక్ పోస్ట్ ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పులివెందుల ఒంటిమిట్ట నియోజకవర్గ పరిధిలోని ఎంట్రీ పాయింట్లు వద్ద కట్టుదిడ్డమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. క్యాంపెయిన్ పూర్తయిన తర్వాత స్థానికేతరులు ఎవరు ఆయా ప్రాంతాలను వీడి వెళ్లాలన్నారు హెూటల్స్ లాడ్జిలు కళ్యాణ మండపాలు అన్నిటిని పరిశీలిస్తున్నామని తెలిపారు. ట్రబుల్ షూటర్స్, బాంబు మేకర్, రౌడీషీటర్స్ నేర చరిత్ర కలిగిన వారందరి బైండోవర్ చేశామన్నారు. ఎన్నికలకు సమస్యలు సృష్టిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు పోలింగ్ స్టేషన్లో వద్ద వంద మీటర్ల పరిధిలో ఏపీఎస్పీ బెటాలియన్ తో సెక్యూరి, వీడియో కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. చదురుమదురు సంఘటనలు జరగకుండా వజ్రా వెహికల్స్, మొబైల్ కెమెరా వెహికల్స్, నేత్ర వంటి అత్యాధునిక వ్యవస్థలతో గస్తీ కాస్తున్నామన్నారు. అలాగే పులివెందుల ఒంటిమిట్ట ప్రాంతాలలో రెండు డ్రోన్లతో గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రిటికల్ సమస్యాత్మక ప్రాంతాలలో అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు గ్రామాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి మూడు గ్రామాలను పరిధిలో పోలీస్ ఇన్స్పెక్టర్ పదిమంది కానిస్టేబుల్ తో భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎప్పటికప్పుడు పరిస్థితితులను అంచనా వేస్తూ రాత్రి సమయాల్లో కూడా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# శాన్విక పుట్టినరోజు వేడుకకు ఆచంట ఎమ్మెల్యే పితాని

ప్రజా జ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోడూరు, ఆగస్టు-10: పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామ మాజీ ఉపసర్పంచి దండు వెంకట గోపాలకృష్ణరాజు మనవరాలు శాన్విక తొలి పుట్టినరోజు వేడుక ఆదివారం పాలకొల్లులో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ పితాని సత్యనారాయణ నాయకులతో కలిసి వేడుకకు హాజరయ్యారు. జన్మదిన వేడుకను జరుపుకుంటున్న చిన్నారి శాన్విక, తల్లిదండ్రులు శ్రీహరిరాజు, సంకీర్తన దంపతులను దీవించారు. శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత అట్టహసంగా, ఘనంగా నిర్వహించిన తాతయ్య దండు వెంకట గోపాలకృష్ణరాజు, అమ్మమ్మ శ్రీదేవి దంపతులను దీవించారు. బంధుమిత్రులందరి, శ్రేయోభిలాషులు గ్రామస్తులు వేడుకకు విచ్చేయడంతో అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ వెంట జిన్నూరు సొసైటీ అధ్యక్షులు దేవళ్ల ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు దేవళ్ల కోటి మోహన్, మాజీ సొసైటీ అధ్యక్షులు డిటిడిసి బాబు, యరకల శ్రీను, బొక్క శ్రీను, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.




# ప్రతి కార్యకర్త ను వారి బాధ్యతలను నెరవేర్చడానికి పని చేయమని అడిగారు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్**

**అన్నమయ్య జిల్లా ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ప్రతి కార్యకర్త ను వారి బాధ్యతలను నెరవేర్చడానికి పని చేయమని అడిగారు శ్రీ నరేంద్ర మోడీ తీసుకున్న కార్యక్రమాలను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో హైలైట్ , మహిళలకు అధికారం ఇస్తున్నాయిమేము ప్రతి ఒక్కరినీ ఒకేలా చూస్తాము, వారు ఇతరులను గౌరవిస్తారుభరత్ దేశంలో మతం ఆధారంగా ప్రజలపై వివక్ష చూపలేదు ప్రతిపక్షాలు బిజెపి మైనారిటీలకు వ్యతిరేకంగా ఉన్న నకిలీ కథనాన్ని సృష్టిస్తున్నాయి. బిజెపి ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా లేదు, వాస్తవానికి బిజెపి పార్టీలో అందరూ సమానంప్రతి కార్యకార్తా బిజెపి ప్రభుత్వ ఆర్థిక మరియు ఆర్థిక సంస్కరణలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ఆయన అన్నారు శ్రీ మోడీ జి తీసుకున్న సంస్కరణలను హైలైట్ చేస్తూ మేము ధైర్యంగా మా కార్యక్రమాలను తీసుకోవాలి పిఎం కిసాన్ భీమా, పిఎం అవస్ యోజ్నా, పిఎం ఉజ్వల్ యోజన, పిఎమ్ వీవర్స్ పథకాలు, ఉజ్వల్ భరత్, వికసిత్ భారత్ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని మేము ఎంత ధైర్యంగా ఎదుర్కొన్నాము ఆపరేషన్ సిందూర్ ద్వారా, మేము పాకిస్తాన్ వెనుక భాగాన్ని విచ్ఛిన్నం చేసాము మరియు మా రాడార్ వ్యవస్థ మరియు నియంత్రణ వ్యవస్థల యొక్క యుఎస్ మరియు చైనా రక్షణ వ్యవస్థను బలహీనంగా మార్చాము మన పార్టీని గొప్ప ఎత్తులకు తీసుకెళ్లడానికి మనమందరం శ్రీ నరేంద్ర మోడీ నుండి ప్రేరణ తీసుకోవాలిఅవును, శ్రీ నరేంద్ర మోడీ జీ సాంఘిక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటిని సందర్శించారని శ్రీ నరేంద్ర మోడీ జీ ప్రతి ఓటరుకు వంగర్తాన్ ప్రతి ఓటరుకు చెప్పాలిశ్రీ నరేంద్ర మోడీ జీ సాంఘిక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటిని సందర్శించారని శ్రీ నరేంద్ర మోడీ జీ ఆ విధంగా



ప్రజలకు దగ్గరయ్యారు హంద్రి నీవా ప్రాజెక్ట్ పూర్తి కావడానికి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతాను కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ లేదా ఇతర పార్టీలచే పాలించబడినా, రాష్ట్రాలపై వివక్ష చూపలేదు ఎందుకంటే మేము వసుదైక కుటుంబంను నమ్ముతున్నాము

## పాతపట్నం నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు సువర్ణ అవకాశం.



**పాతపట్నం ఆగస్టు10 ప్రజా జ్యోతి న్యూస్..** 11-08-2025 సోమవారం నాడు సాయంత్రం 3:00 గంటలకు కొరికాన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతపట్నం జనసేన పార్టీ నాయకురాలు కొరికాన భవాని అధ్యక్షతన కొరికాన కాంపిటేటివ్ అకాడమీలో నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంతో పాటు ఉద్యోగకల్పన, పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దేందుకు శ్రీకాకుళం జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్,ప్రముఖ వ్యాపారవేత్త కొరికాన రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ కార్యక్రమం ప్రారంభించబోతున్నారు కావునా నిరుద్యోగ యువతి యువకులు ప్రతి ఒక్కరూ కూడా ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా తెలియచేశారు. వేదిక: కొరికాన కాంపిటేటివ్ అకాడమీ పాతపట్నం..

## ఘనంగా రవిశంకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్**



**వైఎస్ఆర్ కడప ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ -ఆర్ ఎస్ యు వ్యవస్థాపక అధ్యక్షుడు వెలుతుర్ల రవిశంకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కడప నగరంలో ఘనంగా నిర్వహించారు. మొక్కలు నాటి అనంతరం వారి కార్యాలయంలో ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ 2014 జూలై 5 వ తేదీన రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ స్థాపించి విద్యారంగ సమస్యల పరిష్కార సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక మందిని విద్యార్థి నాయకులుగా తయారుచేసి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న నాయకుడు రవిశంకర్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. అనంతరం ఆర్ ఎస్ యు వ్యవస్థాపక అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యక్షంగా. పరోక్షంగా. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నగర అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండ యాదవ్, రాఘవ, చత్రపతి, కిరణ్, శిలాస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంత్రికి ఘన స్వాగతం పలికిన టిడిపి నేతలు



**సిద్ధవటం ఆగస్టు 10 ప్రజా జ్యోతి** సిద్ధవటం మండలం కడప చెన్నై రహదారి మాధవరం వద్ద ఆదివారం రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఫారుక్ కు రాజంపేట జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ టిడిపి నేత చల పాటి చంద్ర. జనసేన పార్టీ చేనేత రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య బానసంచ పే లుస్తూ డబ్బులు వాయిస్తూ గజమాలవేసి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో కూటమినేతలో పాల్గొన్నారు

## బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



**కాకినాడ ఆగస్టు 9 ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ఆదివారం ప్రత్తిపాడు గ్రామంలో బ్రహ్మకుమారీస్ వారు నూతనముగా నిర్మించిన రాజ యోగ ధ్యాన కేంద్రం (మెడిటేషన్ సెంటర్) ను ప్రారంభించిన శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాంత్రిక జీవితాన్ని సాగిస్తున్న నేటి మనుష్యులకు ఇటువంటి ఆధ్యాత్మిక ధ్యాన కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట టౌన్, అమ్మవారి వీధి, ఎస్బిఐ బజార్ వీధులలో మంత్రులతో కలసి ఉప ఎన్నిక ప్రచారం

నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారులి..

**ఉప ఎన్నికలలో భాగంగా పలువురు వ్యాపారస్తులతో మరియు కిరాణా షాపులలో జోరుగా ప్రచారం నిర్వహించిన మంత్రివర్యులు**



**ఒంటిమిట్ట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట టౌన్ పురవీధులలో జడ్పిటిసి అభ్యర్థి ఆద్దులూరి ముద్దుకృష్ణారెడ్డి మరియు మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి గారు, ఎన్ ఎమ్ డి ఫరూక్ గారు జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు లతో కలసి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులతో మరియు కిరాణా షాపుల యజమానులతో మాట్లాడి ఈ ఉప ఎన్నికలో టిడిపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్ గా కావలి చెన్నయ్య





కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం జాయింట్ కన్వీనర్ గా నియమితులైన కావలి చెన్నయ్య గారిని సన్మానించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి గారు మరియు కూకట్పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవ్ రావు గారుకుత్బుల్లాపూర్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి గారు 122 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి గారు బాల నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టె ప్రసన్న కుమార్ గారు జగద్గిరిగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగణేష్ గారు ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు జేమ్స్ గారు కొమ్ము బాబు గారు యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జనరల్ సెక్రెటరీ శ్రీహరిగారు నాయకులు కుమార్ గారులితదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కావలి చెన్నయ్య గారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా సంక్షేమ పథకాలను దళితులకు అందే విధంగా కృషి చేస్తానని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారిప్రీతం గారి నాయకత్వంలో అందరికి సంక్షేమ పథకాలు అదే విధంగా

## స్వర్గీయ ఏనుగు నారాయణ రెడ్డి గారి యాదిలో కర్నాటి మనోహర్

**గ్లోబ్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి ( అయిల్ల నర్సింహా గౌడ్ )** మన మహేశ్వరం గ్రామానికి పెద్ద పటేల్ గా పిలువబడిన ఏనుగు నారాయణరెడ్డి మరి వారి ఇంటి పేరులోనే ఏనుగుంది ఆయన కూడా మన గ్రామానికి ఏనుగులెక్కని ఏనా లేని సేవలు అందించాడని స్వర్గీయ మా అమ్మ కర్నాటి సుక్కమ్మ గారు మాతో చెప్పిన ఆఖరి మాటలు అవి మన అందరికీ ఏకే 47 తూటాలు మా తాతగారు స్వర్గీయ సాలి లక్ష్మన్న అని పిలువబడే మా తాత గారికి ఒక పెద్ద సారా డిపో ఉండినది మరియు మా తాతగారు 60 ఊర్లకు సారా సప్లై చేసేవాడు మా తాతగారు ఆ టైంలో మా తాత గారి వద్దకు పెద్ద పటేల్ వచ్చి ఊరి విషయాలు మరియు రజాకారుల విషయాలు చర్చించుకోవడం జరిగింది మరియు పెద్ద పటేల్ గారు మా తాత గారి వద్ద ఒక్క సేరు సారాయి త్రాగి అప్పుడు రాత్రి అందాజా 11 గంటలకు మన గ్రామ బొడ్డు రాయి పక్కన ఉన్నటువంటి కచేరి పై నిలబడి ఒక పిలుపు ఇస్తుండేవాడని పెద్దలు చెప్పినారు ఆ పిలుపు ఏమిటి అంటే గొల్ల కురుమ తెలుగు దేంకర మాల మాదిగ పండినార అని పిలువబడే వాడని చెప్పినారు ఆ పిలుపు సుమారు పది కిలోమీటర్ దాని పవర్ ఉండే దని మా అమ్మ చెప్పిన విషయం అప్పుడు పెద్ద పటేల్ గారికి భయపడి మన ఊరిలోకి రజాకారులు అడుగు పెట్టలేదని తెలిపారు మరియు వారితో పాటు దొర అని పిలువబడే స్వర్గీయ గౌసిద్దీన్ గారు కూడా మన గ్రామానికి ఎనలేని సేవలు అందించి మన గ్రామ మహిళల మానప్రాణాలను కాపాడిన వీరులు వీరిద్దరూ వీరికి మన అందరము జీవితాంతం రుణపడి ఉంటాం మరియు నేటి యువత వీరి యొక్క అడుగుజాడల్లో నడవాలని మన గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని నేటి యువత మత్తుమందులకు అలవాటు పడి మంచి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మరియు డ్రగ్స్ గాని గంజాయి కి గాని ఆన్లైన్ గేమ్ లో గాని అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోకండి మీ తల్లిదండ్రులను మంచిగా చూసుకొని మన గ్రామానికి 100 సంవత్సరముల చరిత్ర ఉందని తెలుసుకొని మీరందరూ మన గ్రామానికి మరియు మన మహనీయులకు ఆదర్శంగా ఉండాలని కోరుకుంటూ ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్



మహేశ్వరం అందరివాడు కర్నాటి

## మెరుగైన వైద్యం కోసం ఎల్. ఓ .సీ అందజేత

**కూటమి నేతలతో కలిసి అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**

**గ్లోబు న్యూస్ 24/7 18-7-2025 పశ్చిమ నియోజకవర్గం** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి లను (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 53వ డివిజన్ కొత్తపేటకు కు చెందిన యండూరి సాయి (70) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడికి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపుగా 53 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి ఉదయ్ భాస్కర్ ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం కోసం దరఖాస్తు చేశారు. మంజూరైన రూ 5 లక్షల ఎల్.ఓ.సీ ను ఎన్డీఏ



కూటమినేతల తో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. అదేవిధంగా 35 డివిజన్ పెజ్జోని పేటకు చెందిన ఒంటిపల్లి గోపి(35) నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 6 లక్షల ఎల్. ఓ. సీ ను అందజేశారు. త్వరితగతిన



ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు అబ్దుల్ ఖాదర్ , అలుగుండ్ల సుబ్బారెడ్డి, బొల్లేపల్లి కోటేశ్వరరావు, గన్నవరపు శ్రీనివాసరావు , డాక్టర్ సి హనుమంతరావు, బొడ్డు నాగలక్ష్మి , సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## పార్లమెంట్లో ప్రస్తావించాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

**పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**గ్లోబు న్యూస్ 24/7 ఏలూరు, జూలై 18:** ఈనెల 21 నుంచి జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్ సభలో ప్రధానంగా ప్రస్తావించాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రులు, సహచర ఎంపీలతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు కేంద్ర నుంచి రాబట్టేలా లోక్ సభలో ప్రస్తావించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగు సూచనలు చేశారని ఎంపీ తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ప్రస్తావించాల్సిన అంశాలు, వ్యూహాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధానంగా చర్చించినట్లు ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యంగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి రైల్వే, ఎన్.హెచ్, ఇతర సమస్యలను లోక్ సభలో ప్రస్తావించి, కేంద్రం నుంచి సాధ్యమైనన్ని ఎక్కువ నిధులు రాబట్టేందుకు తన వంతు కృషి చేస్తానని




ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

## 2013 భూ - సేకరణ చట్ట ప్రకారం రైతులకు న్యాయం చేయాలి

**సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య.**

**మొయినాబాద్ , జులై 18(24/7 గ్లోబ్ క్రైమ్ న్యూస్ రిపోర్టర్):** 2013సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయం చేయాలని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ - సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన ఎన్కెపల్లి రైతుల 14వ రోజు రిలే దీక్షలో పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య మాట్లాడుతూ .... మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి వార్డులో సర్వేనెంబర్ 180 లో 99.14 ఎకరాల భూమిని ప్రభుత్వం ప్రైవేట్ గోశాలకు కేటాయించడాని తీవ్రంగా వ్యతిరేకించారు . పొందుతున్న పేదలు, బడుగు బలహీన వర్గాల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం గోశాల పేరుతో పేదల



భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని రెవెన్యూ యంత్రాంగాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ , కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ , సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్, సిఐటియు మొయినాబాద్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మొయినాబాద్ సిఐటియు మండల నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్,బేగరి అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు చరణ్ గౌడ్ , రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న మండిపల్లి

**ఒంటిమిట్ట ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారం లో తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి అద్దలూరి ముద్దు కృష్ణారెడ్డి కి మద్దతుగా రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ "మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి" గారి సోదరులు, రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు, వారి మేనల్లుడు, టీడీపీ యువ నాయకులు "మిన్నంరెడ్డి నితిన్ మౌర్య రెడ్డి" గారు పాల్గొని ఈ నెల 12 వ తేదీ జరగబోవు పోలింగ్ రోజు మండల ఓటర్లు భారీ స్థాయిలో ఓటింగ్ లో పాల్గొని టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గారి సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి, అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## గుంతకల్లు పట్టణంలో మహారాష్ట్రకు చెందిన 7 సంవత్సరాల బాలికను వారి తండ్రికి అప్పగించిన గుంతకల్లు 2 టౌన్ సి ఐ మస్తాన్.



**గుంతకల్లు ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మస్తాన్వలి దర్గాలో మహారాష్ట్ర కు చెందిన ప్రకాష్ కూతురు హరిత 7 సం!లు ఆదివారం మధ్యాహ్నం 4 గంటల నుండి కనపడలేదని గుంతకల్లు 2 టౌన్ సి ఐ మస్తాన్ కి ప్రకాష్ ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి సిఐ మస్తాన్ మరియు సిబ్బంది గుంతకల్లు ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ మరియు మెయిన్ రోడ్లలో పాప కోసం గాలింపు చర్యలు చేసి పాప హరితను సిఐ వారి తండ్రి ప్రకాష్ అప్పగించారు. మహారాష్ట్ర కు చెందిన ప్రకాష్ మరియు పాత గుంతకల్లు కు చెందిన జిలాన్ సకాలంలో స్పందించి వెంటనే పాపను ట్రేస్ అవుట్ చేసి అప్పగించినందుకు సిఐ మస్తాన్ కి ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు.

## పాతపట్నం - సరాలి రోడ్డు ను తక్షణమే పూర్తి చెయ్యాలి

**: బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు...**

**పాతపట్నం ఆగస్టు 10 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నుండి సరాలి రోడ్డు పనులు సగం మధ్యలో వదిలెయ్యడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు మార్గాన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన దారులు స్కూళ్లకు ఆటోల్లో వెళుతున్న విద్యార్థులు, వైద్యం కోసం పాతపట్నం చేరుకోవాలన్న గ్రామస్తులు, విధులు నిర్వహించడానికి పై ఉళ్లు వెళ్లాలన్న ఉద్యోగస్తులు చాలా



ఇబ్బందులు పడుతున్నామని బాధిత ప్రజలు బిజెపి జిల్లా అధ్యక్షులు దృష్టికి తీసుకుని వచ్చారు. నడకదారిలో రావడానికి, వాహనాలు పూర్తిగా పాడైపోతున్నాయని, రాక పోకలకు నరకాయతన పడుతున్నామని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు ఆ రోడ్డు ను పరిశీలించి, వెంటనే పంచాయతీ రాజ్ సూపరిండెంట్ ఇంజనీరింగ్ అధికారి తో మాట్లాడడం జరిగింది. వెంటనే సంబంధిత సుపరిండెంట్ ఇంజనీరింగ్ అధికారి, కాంట్రాక్టర్తో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేస్తాము అని హామీ ఇచ్చారు. వెంటనే పూర్తి చెయ్యమని, ప్రజలు ఎట్టి పరిస్థితులలో ఇబ్బంది పడకూడదు అని కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవద్దని జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు చెప్పారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు ఉన్నారు.

## రాయచోటి సారథ్యం కార్యక్రమానికి తరలి వెళ్ళిన బిజెపి కార్యకర్తలు



**రామాపురం ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బిజెపి కన్వీనర్ గంప సుబ్బరాయుడు ఆధ్వర్యంలో రాయచోటి సారథ్యం కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి కార్యకర్తలు.